# జమీన్ రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట రామానాయుడుగారు
సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 18
స్థాపితం: 1930
సంపుటి: 57 సంచిక: 51
19-12-1986
శుక్రవారం
12 పేజీలు రూపాయి


## దేశం మంత్రులెంత తిడ్తే వెంగళరావు కంత మేలు!

**మా హైదరాబాదు ప్రతినిధి**

రాష్ట్ర రాజకీయాలలో మళ్ళీ దూషణపర్వం మొదలయింది. కేంద్ర పరిశ్రమలమంత్రి అయిన పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ జలగం వెంగళరావు శుక్రవారం నాడు హైదరాబాదులో దీనికి నాంది పలికారు. "భారత్ బచావో" పేరిట ఏర్పాటు చేసిన సభలో ఆయన తెలుగుదేశంపార్టీని ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. అంతేకాదు. ఆపార్టీనేత శ్రీ ఎన్. టి. రామారావును దూషించారు. గానుగెద్దు అని గేలిచేశారు. తెలుగుదేశం ప్రభుత్వం మళ్ళీ పడిపోతుందన్నారు. ఒక నాదెండ్ల భాస్కరరావు, ఒక నన్నపనేని రాజకుమారి మళ్ళీపుడతారన్నారు. ఆయనఆమాటలు అంటున్న సమయంలో వేదిక ప్రక్కన ఆయన సరసనే శ్రీమతి రాజకుమారి వున్నారు. అంతకుముందు ఆమెకూడ సభలో ప్రసంగించినవారే! కాంగ్రెసు బహిరంగసభలో ఆమె ఉనికి ఇప్పుడు తప్పనిసరి. ఆమె అనర్గళంగా, గుక్క తిప్పుకోకుండా మాట్లాడగలదు. తెలుగు దేశంలో వుండగాకూడా అన్నగారి సరసన అలాగే మాట్లాడేది. ఆయన కాళ్ళు కొబ్బరినీళ్ళతో కడిగి చరిత్ర సృష్టించింది. శ్రీ వెంగళరావు అన్నమాటలకు తమ్ముళ్ళు వూరుకుంటారా? మరునటి రోజు విద్యామంత్రి గాలి ముద్దుకృష్ణమ నాయుడు జోరున వెంగళరావు రాజకీయ జీవితాన్ని తూర్పారబట్టారు. అల్లుడు గారు (చంద్రబాబునాయుడు) ఎన్నడూ లేని ఆవేశంతో వూగిపోయారు. పత్రికా సమావేశంలో ఊపిరి తిప్పుకోకుండా వెంగళరావును విమర్శించారు. వెర్రి వెంగళప్ప అనను అంటూనే ఒకటికి రెండుసార్లు అన్నారు. రెవిన్యూమంత్రి శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రకటన అయితే - అసలు మరీ తీవ్రంగా వుంది. పంచాయతీ గుమాస్తా బుద్ధిని వెంగళరావు పోనిచ్చారుకాదన్నారు. ఆయన ఎస్సెల్సీ ప్యాసుకాలేదన్నారు. ఎన్. టి. రామారావుతో ఏవిధంగా పోల్చినా సరిరాడని. వెంగళరావు ఏ ఒక్క భాషలో అయినా ఒక్కవాక్యం తిన్నగా వ్రాయగలరా? అని ప్రశ్నించారు. శ్రీ రామారావు నాలుగేళ్ళు పరిపాలించి పరిపాలనాదక్షుడుగా పేరుతెచ్చుకున్నారని ప్రశంసించారు. శ్రీ వెంగళరావును మరింతగా రెచ్చిపోయేట్టు చేసింది నిజానికి శ్రీనివాసులురెడ్డి ప్రకటనే! శ్రీనివాసులురెడ్డి ఏది చెప్పినా సూటిగా, నిర్మొగమోటంగా చెబుతారుకదా! రెచ్చిపోయిన శ్రీ వెంగళ

—కొరవ 7 వ పేజీలో

## మరొక నాదెండ్ల నిజంగానే పుడ్తాడా?

**మా రాజకీయ పరిశీలకుడు**

కేంద్రపరిశ్రమల మంత్రి శ్రీ జలగం వెంగళరావు జోస్యం చెబుతున్నట్లు నిజంగా మళ్ళీ నాదెండ్ల భాస్కరరావులు ఎవరైనా పుట్టారా? శ్రీ వెంగళరావు 1984 జనవరి ప్రాంతంలో కూడా తెలుగుదేశం ప్రభుత్వం గురించి ఇలాగే మాట్లాడారు! తెలుగుదేశం ప్రభుత్వం త్వరలోనే కూలిపోతుందని ఆయన అనేవారు. ఆయనకు తెలిసి అన్నా, యదాలాపంగా అన్నా, ఆ తర్వాత ఎనిమిది నెలలకు, ఆగస్టు నెలలో నాదెండ్ల భాస్కరరావు తిరుగుబాటుతో రామారావు ప్రభుత్వం పడిపోయింది. అలాగే ఇప్పుడుకూడా జరిగే ప్రమాదం వుందా? అన్న ప్రశ్న రాష్ట్ర రాజకీయ వర్గాలలో చర్చనీయాంశంగా వుంది. శ్రీ భాస్కరరావు అంతటి రాజకీయ దుస్సాహసి ఇప్పటి తెలుగుదేశం ప్రభుత్వంలో వెంటనే ఎవరూ స్ఫురించడంలేదు. శ్రీ భాస్కరరావు మొదటినుంచికూడా అసలైన తెలుగుదేశం అధినేత తానేనన్న ధోరణిలో వుండేవారు. శ్రీ రామారావును నామమాత్రపు నాయకుడుగా ఉత్తు పెట్టుకుని రాజ్యం చేయాలన్న ఆలోచన ఆయనది. అయితే శ్రీ రామారావు ఏకఛత్రాధిపత్యం తప్ప మరొకపద్ధతి రుచించనివారు కావడంతో 18 నెలకాలంలో ఇరువురి మధ్య రగులుతున్న అగ్నిపర్వతం భళ్ళున పెల్లుబికింది.

అలాంటి ఆలోచనలు, సమాలోచనలు చేసేతత్వం, ఓపిక, ధైర్యం వున్నవాళ్ళు ఇప్పటి తెలుగుదేశం మంత్రివర్గంలోలేరనే అనుకోవచ్చు. అయితే అంతమాత్రాన తెలుగుదేశంలో అంతా ప్రశాంతంగా వుందని, శ్రీ రామారావుపట్ల పూర్తి భక్తి శ్రద్ధలతో, ఐకమత్యంతో మెలగుతున్నా

—కొరవ 7 వ పేజీలో




# శుభాభినందనలు

ఉపాధ్యాయుల సమస్యలనెన్నింటినో పరిష్కరించి, ఉపాధ్యాయ సంక్షేమానికి అవిరళ కృషిసల్పి, "ఉపాధ్యాయబంధు"గా వినుతికెక్కిన

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛేంబర్ అధ్యక్షులు

## శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారికి

డిశంబరు **24**వ తేదితో "**60** సంవత్సరాలు" నిండిన శుభతరుణములో వారికి ఆయురారోగ్య సంపదలు చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ, వారి నిరుపమాన సేవాదక్షతకు చిరస్మరణీయ రూపంగా కృతజ్ఞతా సూచకంగా

### శ్రీమతి నందమూరి బసవతారకమ్మ కాలనీ

చిట్టేడులో వారి పేరిట

### ఎన్. సి. ఆర్. జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల

స్థాపనకు మావంతు తోడ్పాటునందిస్తూ,

మా హృదయపూర్వక శుభాభినందనలు తెలుపుకొంటున్నాము.

ఎన్. సి. ఆర్. షష్ట్యబ్దిపూర్తి అభినందన కార్యాచరణ సమితి,
కోట.

# సబ్సిడీ ఎరువుల పంపకం అవకతవకలమయంగా వుంది!

సభకు సమ్మర్ల పోస్టుమాస్టర్ శ్రీ వి. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ డి. రామసుబ్బారెడ్డి, డివిజనల్ కార్యదర్శి శ్రీ సి హెచ్. నాగభూషణం మాట్లాడారు. రేబాల పోస్టుమాస్టరు శ్రీ పర్వతాలయ్య వందనాలు చెప్పారు.

## సబ్సిడీ ఎరువులు

జిల్లాలో సబ్సిడీ ఎరువుల పంపకం గందరగోళంగా, అవకతవకగా జరుగుతూంది. ఇందుకోసం జిల్లాకు 3 కోట్ల 75 లక్షల రూపాయలు విడ్రాయట. ఈ డబ్బు జిల్లాలోని అందరు రైతులకు రెండున్నర ఎకరాలకు సరిపడా ఎరువు ఇవ్వడానికి చాలునని కలెక్టరుగారు చెప్పారు. అందుకోసం వ్యవసాయశాఖ టెక్నికల్ సిబ్బందిని మండలాలవారీగా నియమించి, పంపకానికి పకడ్బందీ నియమావళి నిర్దేశించి కార్యక్రమం మొదలు పెట్టించారు.

కలెక్టర్‌గారు చెప్పినప్రకారం, ఆయన సూచించిన నియమావళి ప్రకారం అంతా అమలు జరిగివుంటే ఏ పేచీ లేకుండా సాఫీగా, సామ్యంగా ఈ కార్యక్రమం పూర్తయి వుండేది. కానీ ఒకటి రెండు మండలాలలో తప్ప ఎక్కడా ఆ ప్రకారం జరగలేదు. కొందరు అధికారులు వోరున్న పలుకుబడి గలిగిన రైతులకు వారడిగినంత ఎరువులిచ్చి, కొనగొచ్చేవరికి పేదా సాదకు ఏమీ మిగలకుండా చేస్తున్నారట. ఇందుకూరుపేట మండలం నుంచి ఈ ఫిర్యాదు వినిపిస్తూంది.

వెంకటాచలం, ముత్తుకూరు మండలాలలో బాలిదాంబి పంపకాలతోపాటు, ఇస్తాను పదిరూపాయలచెక్కన మామూళ్లు కూడా గుంజుతున్నారట. ముత్తుకూరు విషయం కలెక్టరుగారి దృష్టికి కూడా పోయినట్లుంది. వెంకటాచలం అవినీతి

జిల్లావార్తలు
(10-వ పేజీ కొరవ)

సంగతి మాజీ ఎమ్మెల్యే శ్రీ సి. వి శేషారెడ్డి అధికారుల దృష్టికి తీసుకపోయినా ఫలితం కన్పించలేదట. అల్లూరులో అయితే సబ్సిడీ ఎరువులు ఏకంగా అంగళ్ళలోనే దర్శనమిచ్చాయట. బి. జె. పి రక్షతో పోలీసులు వాటిని స్వాధీనం చేసుకున్నారు

మొత్తంమీద పంపకం ఎక్కడా సజావుగా జరగడంలేదు. పానుపున్నకాలున్న వారికే ఎరువులందడంవల్ల సగంరైతులకు అవి అందడంలేదు. గ్రామానికింత అని కేటాయించడంవల్ల, ఆ మొత్తం అయిపోగానే తక్కిన రైతులందరికీ మొండి చేయి చూపుతున్నారు. గ్రామాలలో ఈ పంపకం అలజడిని, ఆందోళనను కల్గిస్తూంది. అందరికీ కొద్దోగొప్పో ఎరువులు అందేటట్లు, ఏర్పాటు చేయలేకపోతే రైతులు నిరుత్సాహ పడిపోతారు. వారిని నమ్మించి మోసంచేసినట్లవుతుంది.

## సంగంరోడ్డుకు శ్రమదానం

ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురు చూడటం వ్యర్థమనుకున్నారేమో, సంగం యువజనులు గ్రామ అవసరాలు తీర్చుకోవడానికి తమంతట తామే పూనుకున్నారు. ప్రగతి సంఘం పేరిట ఒక సంస్థ ఏర్పరచుకుని, డాక్టర్ బి. వి. కృష్ణారెడ్డిగారి అధ్యర్యంలో వీరు హరిజనవాడకు రోడ్డు వేపట్టే పని ప్రారంభించారు. బి డి ఓ శ్రీ జి. ఫకీర్‌రెడ్డి, సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. దశరథరామయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పనిచేసిన దాదాపు 1000 మంది గ్రామస్తులకు కృష్ణారెడ్డిగారు విందు చేశారు. ★

నెల్లూరు సంగతులు
(11 వ పేజీ కొరవ)

మూల డాక్టర్ జమ్మలమడక శ్రీరామచంద్ర మూర్తి మృతికి సంతాపసూచకంగా 8తేది టి. పి. యస్. కళ్యాణమండపంలో ఒక సభ జరిగింది. నగర సంఘ చాలక్ డాక్టర్ సి. పి. శాస్త్రి, విభాగ్ కార్యవాహ శ్రీ వై. నరసయ్య, శ్రీ వై. సి. రంగారెడ్డి, ఆర్ యస్. యస్. ప్రాంత ప్రచారకులు శ్రీ సోంపల్లి, సోమయ్య లు మాట్లాడారు.

### భోపాల్ దుర్ఘటన దిన సభ

ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ అధ్వర్యంలో భోపాల్ దుర్ఘటన దిన సందర్భంగా 4తేది టౌనుహాల్లో ఒక సభ జరిగింది. సభకు సంస్థ అధ్యక్షుడు శ్రీ కె. వి. రెడ్డి అధ్యక్షించారు. శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ ప్రొఫెసర్ ఎ.వి.వి. ప్రసాద్ మాట్లాడుతూ అతివృష్టిని సరిగా వేయడంవల్ల వర్షాలు కురవక, నీరు భూమిలో నిల్వకు భూగర్భజలాలు తరువై పోయి రాయలసీమ ఎడారి ప్రాంతంగా మారుతుందన్నారు. నేలలో సీసంలాంటి విషపదార్థాలు ఎక్కువగావున్న ప్రాంతాల్లో రసాయన ఎరువులు వాడడంవల్ల నేల మరింత విషపూరితం అవుతున్నదని ఆయన చెప్పారు. భూగర్భజలాలను కనిపెట్టడానికి వృక్షసంపదను ఒక సూచికగా ఎలా ఉపయోగించుకున్నది స్లైడ్స్ సహాయంతో వివరించారు. డాక్టర్ షేక్ కరిముల్లా, సంస్థ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. మల్లికార్జున మాట్లాడారు. సభ ప్రారంభంలో భోపాల్ బాధితులకు సంతాప సూచకంగా రెండు నిముషాలు మౌనం పాటించారు.

### జయప్రద కల్చరల్ అసోసియేషన్

జయప్రద కల్చరల్ అసోసియేషన్ 20, 21 తేదులలో టౌనుహాల్లో అఖిల భారతస్థాయిలో సినిమాపాటలు, లలిత సంగీతంలో పోటీలు నిర్వహిస్తుందట పోటీలకు న్యాయ నిర్ణేతగా ప్రముఖ సంగీత దర్శకుడు జె. వి. రాఘవులు పాల్గొంటారని సంస్థఅధ్యక్షుడు ఎమ్. రామలింగయ్య చెప్తున్నారు.

జనవాణి
( 8వ పేజీ కొరవ)

పాపలు ఫిర్యాదులు చేశాను, అధికారులు విచారణ జరిపారు, ఎటువంటి చర్యా లేదు. జిల్లా అధికారులైనా ఈ విషయంలో జోక్యంచేసుకొని, విచారణ జరిపి, సత్వరచర్యలు తీసుకోవాలి.
కావలి -జి. మల్లికార్జునరావు.

### స్కూళ్ల పనివేళలు మార్చాలి

అప్పర్ ప్రైమరీ స్కూళ్ళు ఇదివరకు ఉదయం 9 గంటలనుండి 12-10 వరకు, మధ్యాహ్నం 2 నుండి 4.40 వరకు పనిచేస్తుండేవి. అటీవల ప్రభుత్వం మధ్యాహ్న కాలాన్ని మాత్రం 2 నుండి 5-10 వరకు పెంచింది. ఈ మార్పు సమితిగ్రామాలనుండి వచ్చేవిద్యార్థులకు చాల అసౌకర్యంగావుంది చుట్టుప్రక్కల 2. 3 మైళ్ళదూరంనుండి వచ్చే చిన్న పిల్లలు వాళ్ళ గ్రామాలకు తిరిగి వెళ్ళేటప్పటికి చీకటి పడిపోతున్నది. ఇది ఎంతో ఇబ్బందిగావుందికావట్టి, జిల్లా విద్యాశాఖాధికారులు 2 నుండి 5-10 బదులుగా 1-30 నుండి 4-40 కు సవరించాలని కోరుతున్నాను.
మరుపూరు -ఎం. శ్రీనివాసరావు,
ప్రధాన కార్యదర్శి,
యు టి ఎఫ్ పొదలకూరు-సమితిశాఖ.

## బలాది లేహ్యం

బలానికి ఆరోగ్యానికి అద్భుతమైనది బలహీనత, గుండెదడ, ఆయాసము బ్లడ్ ప్రెషర్‌ను తగ్గించి శీఘ్రశక్తి, రక్తవృద్ధి, ధాతుపుష్టి బలమును కలిగించును. 200 గ్రా॥ సీసా రు. 20 లు. మావద్ద ఆయుర్వేద ఔషధములు లభించును. అన్ని మందులషాపులలో దొరకును.
జనార్ధన ఆయుర్వేద ఫార్మసి
4/607 ఇస్మాయిల్‌సాహెబ్ పేట, నెల్లూరు



జననం: 21-5-1906    మరణం: 22-12-85

# ... సంస్మరణ

మా తల్లి

## పాదెర్ల బోయమ్మగారు

పరమపదించి 21-12-1986 తేదికి సంవత్సరం గడచింది.

## ప్రథమ వర్ధంతి

సందర్భంలో ఆమె ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తున్నాము.

-పాదెర్ల వెంకటసుబ్బారెడ్డి.
P. V. Subba Reddy, B.A., B.L.,
Mica Mine Owner
3/270-3, Laxmipuram, Nellore-2.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)